కవర్ స్టోరీ



# అద్భుతం.. అర్ధనారీశ్వరం

శివుడు.. శివాని. మహేశ్వరుడు.. మహేశ్వరి. శంకరుడు.. శాంకరి.
ఆయన పేరుతో పిలిస్తేనే అమ్మకు మోదం! ఆమెను తన పేరుతో పిలవడమే అయ్యకు హ్లాదం!!
నామధేయాన్నే కాదు.. ఆయన సగం కాయాన్నీ ఆమెకు ధారాదత్తం చేశాడు. అర్ధనారీశ్వరుడు అయ్యాడు.
ఈశ్వరుడి తనువును పంచుకోవడమే కాదు.. ఆయన మనసునూ ఎన్నోసార్లు గెలుచుకుంది ఈశ్వరి.
ఈ ఇద్దరికీ ఎంతలా పొత్తు కుదిరిదంటే.. ఆమె కాళిగా కదంతొక్కితే ఆయన మహాకాలుడై నిలువరిస్తాడు.
ఆయన రుద్రుడై తాండవమాడితే ఆమె రుద్రాణిగా వచ్చి లాస్యం చేస్తుంది.
ఇలా ఒకరికొకరై.. ఒక్కటై.. ఈ సృష్టికి అన్నీ అయ్యారు శివపార్వతులు.
వెండికొండ వేల్పు వెలుగుచూసిన పర్వదినం మహా శివరాత్రి. లింగరూపంలో ఆవిర్భవించిన జంగమయ్యకు గౌరమ్మనిచ్చి పెళ్లి చేసే శుభరాత్రి ఇదే! కొత్తగా కొంగుముడి వేసుకుంటున్న పురాణ దంపతుల లీలల్ని స్మరించుకుందాం.. తత్త్వాన్ని సంగ్రహిద్దాం.

... త్రిగుళ్ల నాగకీర్తన